w

## ఏపీపీఎస్సీ గ్రూప్-4, పేపర్ - 2

# జనరల్ స్టడీస్ - 2010

1. చెట్ల కింద రాత్రిపూట నిద్రించరాదు. ఎందుకంటే?

1) తక్కువ ఆక్సిజన్ విడుదల
2) ఎక్కువ ఆక్సిజన్ విడుదల
3) కార్బన్ డై ఆక్సైడ్ విడుదల
4) కార్బన్ మోనాక్సైడ్ విడుదల

2. మొక్కల్లోని జీవ పదార్థాలు దేని ద్వారా ప్రవేశి స్తాయి?

1) ఫైబర్ 2) ఫ్లోయెమ్ 3) క్సైలెమ్ 4) వుడ్

3. తమ జీవిత కాలంలో ఒకేసారి పుష్పించే మొక్కలను ఏమని పిలుస్తారు?

1) మోనోకార్ప్ 2) మోనోగామస్ 3) మోనోజెనిక్ 4) మోనోమార్ఫిక్

4. కింది మొక్కల్లో అత్యంత పెద్ద పుష్పాన్ని పుష్పించేది?

1) క్రెసాంథిమమ్ 2) రఫేల్సియా 3) సన్‌ఫ్లవర్ 4) జిన్నియా

5. పురుగుల ద్వారా పరాగ సంపర్కం చేయడాన్ని ఏమని పిలుస్తారు?

1) అనిమోఫిలీ 2) ఎంటమోఫిలి 3) హైడ్రోఫిలి 4) అర్నిథోఫిలి

6. ఝూమ్ ఒక?

1) జానపద నృత్యం
2) ఒక నదీలోయ పేరు
3) ఒక తెగ
4) ఒక రకం వ్యవసాయం

7. ఒక చెట్టు వయసును నిర్ధారించే పద్ధతి?

1) దాని పొడవును కొలవడం ద్వారా
2) దాని వ్యాసాన్ని కొలవడం ద్వారా
3) దాని రస విశ్లేషణ ద్వారా
4) దాని కాండం భాగంలో ప్రతి సంవత్సరం ఏర్పడే వలయాలను లెక్కించడం ద్వారా

8. సాధారణ మానవ శరీర కణంలో ఉండే క్రోమోజో ముల సంఖ్య?

1) 43 2) 44 3) 45 4) 46

w

w

9. పాలిష్డ్ బియ్యాన్ని ఆహారంగా తీసుకునే వారికి వచ్చే వ్యాధి?

1) పెల్లాగ్రా
2) స్కర్వీ
3) బెరి-బెరి
4) ఆస్టియోమలాసియా

10. హరిత విప్లవంగా పిలిచే సంఘటన ఏ ప్రణాళికా కాలంలో మొదలైంది?

1) రెండో
2) మూడో
3) వార్షిక ప్రణాళిలు(1966-69)
4) నాలుగో

11. ప్రత్యేక ప్రభుత్వ రంగ పరిశ్రమల నుంచి పెట్టుబడి ఉపసంహరణ ఒక లక్ష్యంగా మొదటిసారి ప్రారంభించిన ప్రణాళిక?

1) నాలుగో
2) ఏడో
3) ఎనిమిదో
4) తొమ్మిదో

12. కింది వాటిలో జిల్లా స్థాయిలో పని చేసేది?

1) స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్
2) సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్
3) ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం
4) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

13. గ్రామీణ పారిశ్రామికీకరణను వృద్ధి చేయ డానికి భారత ప్రభుత్వం మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ ఇండస్ట్రియ లైజేషన్‌ను ప్రారంభించాలని నిర్ణయించిన స్థలం?

1) హైదరాబాద్
2) వార్ధా
3) కోల్‌కతా
4) పోర్‌బందర్

14. కేంద్ర ప్రభుత్వ ఖర్చులో అధికంగా పెరుగుతోన్న వ్యయభారం?

1) రక్షణ
2) వడ్డీ చెల్లింపులు
3) సబ్సిడీలు
4) ప్రాకృతిక వైపరీత్యాలు

15. పేదరికరేఖకు దిగువగా అధికశాతం ప్రజలున్న రాష్ట్రం?

1) అస్సాం
2) బీహార్
3) రాజస్థాన్
4) గుజరాత్

16. టోకు ధరల సూచీ గుర్తించడానికి ప్రస్తుతం ఆధారంగా తీసుకున్న సంవత్సరం?

1) 1993-94
2) 1991-92
3) 1961-62
4) 1950-51

SAKSHI

w

17. ప్రస్తుతం భారతదేశంలో వ్యవసాయరంగం జీవనా ధారంగా ప్రత్యక్షంగా ఎంత శాతం శ్రామికులకు ఉంది?
1) 40 2) 55 3) 61 4) 64

18. హరితవిప్లవ ప్రభావం అధికంగా ఉన్న పంట?
1) గోధుమ 2) వరి 3) పప్పు ధాన్యాలు 4) నూనె గింజలు

19. 'గ్రీనింగ్ ఆఫ్ ద ఈస్ట్' అర్థం?
1) తూర్పు భారత దేశంలో గడ్డి సాగు
2) అండమాన్ నికోబార్ దీవుల్లో విస్తృతంగా అడవులు అభివృద్ధి
3) తూర్పు యూరప్ దేశాల్లో వ్యవసాయాభివృద్ధి
4) తూర్పు భారత దేశంలో సాంప్రదాయేతర ప్రాంతాల్లో హరిత విప్లవ విస్తృతి

20. జాతీయ గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌లో సేవల భాగం?
1) 28% 2) 35% 3) 60% 4) 54%

21. కోశ విధానం దేనికి సంబంధించింది?
1) ఎగుమతులు, దిగుమతులు 2) ప్రభుత్వ రాబడి, ఖర్చు
3) కరెన్సీ నోట్ల జారీ 4) జనాభా నియంత్రణ

22. ప్రభుత్వ పన్నుఆదాయంలో అధికంగా వచ్చే రంగం?
1) కేంద్ర ఎక్సైజ్ 2) కస్టమ్స్ 3) కార్పొరేషన్ టాక్స్ 4) ఇన్‌కమ్ టాక్స్

23. కింది వాటిలో కేంద్ర ప్రభుత్వ పన్ను కానిది?
1) ఆదాయ 2) కస్టమ్స్ 3) భూమి రెవెన్యూ 4) కార్పొరేషన్

24. భారత దేశంలో 1921 జనాభా లెక్కల్లో జనాభా బాగా పడిపోవడానికి కారణం?
1) మొదటిప్రపంచ యుద్ధం 2) ఇన్‌ఫ్లూయెంజా
3) కరువు 4) బెంగాల్ విభజన

25. సహకార వ్యవసాయాన్ని ప్రతిపాదించిన కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల కమిటీ (1949) చైర్మన్?
1) శ్రీమన్ నారాయణన్ 2) జె.సి. కుమారప్ప 3) జె.కె. మెహతా 4) విద్యాబెన్ షా

SAKSHI

w

26. భారత సముద్రతీరాన్ని ఎన్ని రాష్ట్రాలు పంచుకుంటాయి?
1) 7 2) 8 3) 9 4) 10

27. జాతీయ పార్కులు అధికంగా ఉన్న రాష్ట్రం?
1) అండమాన్‌నికోబార్ దీవులు 2) అరుణాచల్ ప్రదేశ్
3) అస్సాం 4) మేఘాలయ

28. ఉచితమైన పర్యావరణ సంతులిత కోసం అవసరమైన కనీస అడవుల విస్తీర్ణం ఎంతశాతం ఉండాలని సిఫారసు చేశారు?
1) 25 2) 33 3) 43 4) 53

29. కింది వాటిలో అతి చిన్న విస్తీర్ణ రాష్ట్రం?
1) ఆంధ్రప్రదేశ్ 2) గుజరాత్ 3) కర్నాటక 4) తమిళనాడు

30. కింది వాటిలో ఉత్తరాయన రేఖ (ట్రాఫిక్ ఆఫ్ కాన్సర్)కు దగ్గరగా ఉన్న నగరం?
1) ఢిల్లీ 2) కోల్‌కత 3) జోధ్‌పూర్ 4) నాగపూర్

31. కేంద్ర పాలిత ప్రాంత పాలకుడిని ఎలా పిలుస్తారు?
1) లెఫ్టినెంట్ గవర్నర్ 2) చీఫ్ కమిషనర్ 3) పరిపాలకులు 4) పైవన్నీ

32. భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులున్న భాగం?
1) మూడో భాగం 2) నాలుగో భాగం 3) ఏడో షెడ్యూలు 4) పైవేవీ కావు

33. ఏ ప్రాథమిక హక్కును రాజ్యాంగ హృదయం, ఆత్మ అని డా॥బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు?
1) సమానత్వ 2) మత స్వాతంత్ర్య 3) రాజ్యాంగ పరిహార 4) పైవన్నీ

34. 'నీ అధికారం ఏమిటి' అని తెలియజేసే రిట్?
1) హెబియస్ కార్పస్ 2) సెర్షియొరారి 3) కో వారంటో 4) ప్రొహిబిషన్

35. భారత రాష్ట్రపతి?
1) దేశాధినేత 2) ప్రభుత్వాధినేత
3) దేశాధినేతతో పాటు ప్రభుత్వాధినేత 4) పై వాటిలో ఏదీ కాదు

w

w

36. నానాజాతి సమితి రూపకర్త?

1) కార్ల్ మార్క్స్ 2) హిట్లర్ 3) టిటో 4) వుడ్రో విల్సన్

37. ఎంతమంది ఆంగ్లో ఇండియన్ సభ్యులను రాష్ట్రపతి పార్లమెంట్‌కు నామినేట్ చేయొచ్చు?

1) 2 2) 12

3) 10 4) సంఖ్యతో నిమిత్తం లేకుండా మంత్రి మండలి నిర్ణయం ప్రకారం

38. భారత రాజ్యాంగం ఎన్ని రకాల అత్యవసర పరిస్థితులు ప్రకటించొచ్చు?

1) 1 2) 2 3) 3 4) 4

39. యు.పి.ఎ. ప్రభుత్వం 2005లో నియమించిన రెండో పాలనాసంస్కరణ సంఘం అధ్యక్షుడు?

1) డా|| కరణ్ సింగ్ 2) వీరప్ప మొయిలీ

3) హెచ్.డి. కుమారస్వామి 4) ఎవరూకాదు

40. ప్రధాన మంత్రిగా నియమితులైనపుడు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నవారు కిందివారిలో?

1) చరణ్‌సింగ్ 2) ఇందిరా గాంధీ

3) లాల్ బహదూర్ శాస్త్రి 4) నరసింహా రావు

41. లోక్ సభకు అధిక ప్రతినిధులు పంపే రాష్ట్రం?

1) హిమాచల్ ప్రదేశ్ 2) మధ్య ప్రదేశ్

3) పశ్చిమ బెంగాల్ 4) ఉత్తర ప్రదేశ్

42. పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించేది?

1) ఉప రాష్ట్రపతి 2) స్పీకర్

3) రాష్ట్రపతి 4) స్పీకర్, ఉప రాష్ట్రపతి రొటేషన్ ఆధారంగా

43. లోక్ సభ ఆమోదించిన ద్రవ్య బిల్లును రాజ్యసభ అత్యధికంగా ఎన్ని రోజులు ఉంచుకోవచ్చు?

1) 14 రోజులు 2) ఒక నెల

3) రెండు నెలలు 4) మూడు నెలలు

w

w

44. వీటిలో రాజ్యసభ సభ్యులు కూడా సభ్యులుగా ఉండే కమిటీ?

1) ప్రభుత్వఖాతాల సంఘం 2) అంచనాల సంఘం

3) ప్రివిలేజెస్ కమిటీ 4) పైవన్నీ

45. కేంద్ర ప్రభుత్వానికి పూర్తి అధికారాలు ఉన్న జాబితా?

1) కేంద్ర జాబితా 2) ఉమ్మడి జాబితా

3) రాష్ట్ర జాబితా 4) పైవన్నీ

46. లాంకో పవర్ కంపెనీ తీస్తా నదిపై నిర్మించిన జల విద్యుత్ ప్రాజెక్ట్ ఉన్న రాష్ట్రం?

1) అస్సాం 2) సిక్కిం

3) అరుణాచల్ ప్రదేశ్ 4) పశ్చిమ బెంగాల్

47. 15వ లోకసభలో ఐ.ఐ.టి., ఐ.ఐ.ఎమ్ రెండింటిలో పూర్వ విద్యార్థిగా ఉన్న ఏకైక పార్లమెంట్ సభ్యుడు?

1) బనషైక్ ఛామ్లింగ్ (సిక్కింఢెమోక్రాటిక్‌ఫ్రంట్)

2) పి.డి.రాయ్ (సిక్కిం డెమోక్రాటిక్ ఫ్రంట్)

3) బాసుదేవ్ చీకో(సిక్కిం కాంగ్రెస్)

4) సుధేశ్వర్ మాపుంగ్ (సిక్కిం కమ్యూనిస్టు పార్టీ)

48. పాలార్‌నది ప్రాజెక్టు ఏ రెండు రాష్ట్రాల మధ్య సమస్యాత్మకంగా ఉంది?

1) కర్ణాటక, కేరళ 2) తమిళనాడు, ఆంధ్రప్రదేశ్

3) తమిళనాడు, కేరళ 4) తమిళనాడు, కర్నాటక

49. ఏ రాష్ట్రం ఆక్టోపస్ కమాండో ఆర్గనైజేషన్‌ను టెర్రరిస్టు కార్యకలాపాలను అరికట్టడానికి ఏర్పాటు చేసింది?

1) ఆంధ్రప్రదేశ్ 2) చత్తీస్‌గఢ్ 3) జార్ఖండ్ 4) ప.బెంగాల్

50. చెన్నై నగరానికి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రాజెక్టు పేరు?

1) స్వజలధార 2) నీర్ కుటీర్ 3) తెలుగు గంగ 4) తెలుగు కృష్ణా

51. 13వ ఆర్థిక సంఘం అధ్యక్షుడు?

1) బి.పి.సింగ్ 2) తారాపోర్ 3) ఉషా థోరట్ 4) విజయ్ కేల్కర్

w

52. ప్రస్తుత అలీనోద్యమ(ఎన్ఏఎం) అధ్యక్ష దేశం?

1) భారత్ 2) ఈజిప్టు 3) ఇండోనేషియా 4) క్యూబా

53. షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ (ఎన్సీఎస్సీ) చైర్మన్?

1) జస్టిస్ సాచర్ 2) తర్లోచన్ సింగ్ 3) బూటాసింగ్ 4) సరబ్జిత్ సింగ్

54. చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎఫ్ఎస్ఐ) చైర్పర్సన్?

1) నందితాదాస్ 2) కిరణ్బేడి 3) నఫీసా అలీ 4) షబానా ఆజ్మీ

55. భారత క్యాబినెట్లో పిన్న వయసు మంత్రి?

1) కుమారి షెల్జా 2) ప్రనీత్ కౌర్ 3) రాణీ చిత్రలేఖ 4) అగాథా సంగ్మా

56. పబ్లిక్ సెక్టార్ బ్యాంకులన్నింటిలో (బెస్ట్) శ్రేష్ఠమైన బ్యాంక్గా ఎన్డీటీవీ బిజినెస్ లీడర్షిప్ అవార్డు 2009లో నిర్ధారించింది?

1) స్టేట్బ్యాంక్ ఆఫ్ ఇండియా 2) బ్యాంక్ ఆఫ్ ఇండియా

3) కెనరా బ్యాంక్ 4) పంజాబ్ నేషనల్ బ్యాంక్

*57. ఫైనాన్షియల్ టైమ్స్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ ర్యాంకింగ్లో ఇండియన్ బిజినెస్ స్కూల్ ర్యాంక్?

1) 5 2) 15 3) 3 4) 10

58. ఇండియన్ ఎయిర్ఫోర్స్ నూతన చీఫ్?

1) ఫాలి హోమి మేజర్ 2) ప్రదీప్ వసంత్ నాయక్

3) కె.డి.సింగ్ 4) ఎస్.కె.ఖాన్

59. స్లమ్డాగ్ మిలియనీర్ చిత్రానికి వచ్చిన ఆస్కార్ అవార్డులు ఎన్ని?

1) 6 2) 5 3) 8 4) 10

60. ఇటీవల మరణించిన డి.పట్టమ్మాళ్ ఏ సంగీతంలో ప్రముఖులు?

1) హిందూస్థానీ 2) కర్ణాటక 3) జానపదం 4) ఏదీకాదు

61. బొకారో థర్మల్ పవర్ ప్లాంట్ ఉన్న స్థలం?

1) బీహార్ 2) చత్తీస్గఢ్ 3) జార్ఖండ్ 4) ఒరిస్సా

SAKSHI

62. కింది వాటిలో పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతి?
1) సేంద్రీయ(ఆర్గానిక్) వ్యవసాయం 2) సాగు మార్పిడి
3) అధిక దిగుబడి వంగడాల సాగు 4) గాజు గృహాల్లో చెట్లు పెంచడం

63. ప్రపంచంలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భారతీయ భాష?
1) తెలుగు 2) తమిళం 3) బెంగాలీ 4) మలయాళం

64. భారతదేశ 2001 జనాభా లెక్కల ప్రకారం వీటిలో తక్కువ జనాభా ఎక్కడుంది?
1) చండీఘడ్ 2) మిజోరం 3) పాండిచ్చేరి 4) సిక్కిం

65. కింది ఏ కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఒంగే తెగ ప్రజలు జీవిస్తున్నారు?
1) అండమాన్, నికోబార్ ద్వీపాలు 2) దాద్రా, నగర్ హవేలి
3) డామన్, డయ్యూ 4) లక్షద్వీపాలు

66. 2001 జనాభా లెక్కల ప్రకారం అధిక మహిళా అక్షరాస్యత రేటు ఉన్న రాష్ట్రం వీటిలో?
1) చత్తీస్‌గఢ్ 2) మధ్యప్రదేశ్ 3) ఒరిస్సా 4) రాజస్థాన్

*67. అధిక సంఖ్యలో బౌద్ధమతస్థులున్న ప్రదేశం?
1) బీహార్ 2) కర్ణాటక 3) మహారాష్ట్ర 4) ఉత్తరప్రదేశ్

*68. ఆర్యన్ పదం ఏ సమూహాన్ని తెలుపుతుంది?
1) తెగ 2) సంచార 3) భాష 4) ఉన్నత

69. వీటిలో బయోస్ఫియర్ రిజర్వ్ కానిది?
1) అగస్త్యమలై 2) నల్లమలై 3) నీలగిరి 4) పంచమరి

70. గాంధీజీ అంతరాత్మ రక్షకుడుగా పిలవబడే వ్యక్తి?
1) సి. రాజగోపాలాచారి 2) రవీంద్రనాథ ఠాగూర్
3) బి. పటేల్ 4) జి.కె. గోఖలే

71. బెంగాల్ విభజనను బ్రిటిష్ ప్రభుత్వం ఉపసంహరించుకున్న సంవత్సరం?
1) 1919 2) 1917 3) 1914 4) 1911

SAKSHI

72. రౌలత్ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1931 2) 1919 3) 1920 4) 1942

73. రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్?

1) జె.బి. కృపలాని 2) రాజేంద్ర ప్రసాద్

3) జె.ఎల్.నెహ్రూ 4) బి.ఆర్. అంబేద్కర్

74. బంకిం చంద్ర ఛటోపాధ్యాయ ఆనందమఠ్ రచించిన సంవత్సరం?

1) 1858 2) 1892 3) 1882 4)ఏదీ కాదు

75. ఆర్థిక జాతీయ వాదానికి మూలపురుషుడిగా గుర్తింపు పొందినవారు?

1) బిపిన్ చంద్రపాల్ 2) బి. గోఖలే

3) ఆర్.సి.దత్ 4) మదన్ మోహన్ మాలవీయ

76. 1921 మోప్లా తిరుగుబాటు పెల్లుబికిన ప్రాంతం?

1) అస్సాం 2) కేరళ 3) పంజాబ్ 4) బెంగాల్

77. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు కాంగ్రెస్ అధ్యక్షుడు?

1) ఎమ్.కె. గాంధీ 2) జవహర్ లాల్ నెహ్రూ 3) జె.బి. కృపలాని 4) సర్దార్ పటేల్

78. భారత్ పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దు గుర్తించినవారు?

1) లార్డ్ మౌంట్ బాటన్ 2) సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ 3) సర్ స్టెఫర్డ్ క్రిప్స్ 4) లారెన్స్

79. గదర్‌పార్టీ ప్రధాన కార్యాలయమున్న నగరం?

1) మాస్కో 2) బెర్లిన్ 3) శాన్ ఫ్రాన్సిస్కో 4) కరాచి

80. మూడు రౌండ్ టేబుల్ సమావేశాలకూ హాజరైంది?

1) బి.ఆర్.అంబేద్కర్ 2) ఎం.ఎం.మాలవీయ 3) వల్లభాయ్ పటేల్ 4) ఎవరూ కాదు

81. భారత స్వాతంత్ర్య పోరాటంలో 'విజయమో లేదా మరణమో' (డూ ఆర్ డై) అనే శక్తిమంత నినాదం ఇచ్చినవారు?

w

1) గాంధీ 2) నెహ్రూ 3) తిలక్ 4) సుభాష్‌చంద్రబోస్

82. బ్రిటిష్ ప్రభుత్వం నియమించిన హంటర్ కమిషన్ దేని వివరణకు ఉద్దేశించింది?

1) బార్డోలి సత్యాగ్రహం 2) ఖిలాఫత్ ఉద్యమం

3) జలియన్ వాలా బాగ్ దుర్ఘటన 4) చౌరీ చౌరా ఘటన

83. మొదటి సారి ఎన్నికలు జరపాలనే నియమాన్ని నిర్ణయించిన చట్టం వీటిలో ఏది?

1) ఇండియన్ కౌన్సిల్ చట్టం 1909 2) భారత ప్రభుత్వ చట్టం 1919

3) 1935 చట్టం 4) భారత స్వాతంత్ర్య చట్టం 1947

84. భారత దేశంలో ఆంగ్లం మొదటసారిగా ప్రవేశపెట్టిన గవర్నర్ జనరల్?

1) లార్డ్ కర్జన్ 2) లార్డ్ మెకాలే 3) లార్ట్ బెంటింక్ 4) లార్డ్ హేస్టింగ్స్

85. గాంధీజీ మొదట సత్యాగ్రహ ఉద్యమం ప్రారంభించిన ప్రాంతం?

1) చంపారన్ 2) బార్డోలి 3) దండి 4) బరోడా

86. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో నాయికగా ఎవరిని పిలిచేవారు?

1) డా॥ అనీబిసెంట్ 2) సుచేతా కృపలాని

3) అరుణా ఆసఫ్ అలీ 4) సరోజినీ నాయుడు

87. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?

1) వాషింగ్టన్ 2) న్యూయార్క్ 3) పారిస్ 4) జెనీవా

88. బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య నమూనాను భారత దేశం ఏ దేశం నుంచి స్వీకరించింది?

1) యు.ఎస్.ఎ 2) కెనడా 3) ఆస్ట్రేలియా 4) న్యూజిలాండ్

89. భారత రాజ్యాంగ ప్రవేశికను ఇప్పటి వరకు ఎన్నిసార్లు సవరించారు?

1) 1 2) 2 3) 3 4) సవరించ లేదు

90. దేశంలో దేన్ని మొదటి భాషాసంయుక్త రాష్ట్రంగా గుర్తించారు?

1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్ 3) తమిళ నాడు 4) పంజాబ్

w

91. గోబర్ గ్యాస్‌లోని ప్రధాన వాయువు?

1) మీథేన్ 2) ఎథేన్ 3) ప్రోపేన్ 4) క్లోరిన్

92. స్టోరేజ్ బ్యాటరీల్లో ఉపయోగించేది?

1) రాగి 2) సీసం 3) అల్యూమినియం 4) జింక్

93. రసాయన పరంగా స్వచ్ఛమైన స్థితిలో వజ్రాలు?

1) మోనోక్రోమోటిక్ 2) పాలీక్రోమోటిక్ 3) రంగులేని స్థితి 4) ఏవీకావు

94. నవ్వు పుట్టించే వాయువు రసాయన నామం?

1) నైట్రస్ ఆక్సైడ్ 2) నైట్రిక్ ఆక్సైడ్ 3) నైట్రోజన్ డయాక్సైడ్ 4) నైట్రోజన్ పెరాక్సైడ్

95. కాటన్ దుస్తుల కంటే ఉలెన్ దుస్తులు వెచ్చగా ఉండడానికి కారణం?

1) వేడిని బాగా సంగ్రహిస్తాయి 2) ఉష్ణాన్ని బాగా ప్రసరింప జేస్తాయి

3) శరీర వేడికి రక్షణ కవచంలా ఉంటాయి 4) కాటన్ దుస్తుల కంటే బరువుగా ఉంటాయి

96. ఎలక్ట్రిక్ తీగల తయారీలో రాగి వాడటానికి కారణం?

1) అది త్వరగా కరుగదు 2) ఎక్కువ కాలం మన్నికగా ఉంటుంది

3) ఎలక్ట్రాన్లు దానిలో అందుబాటులో ఉంటాయి 4) మంచి థర్మల్ కండెక్టివిటీ ఉంటుంది

97. తుప్పు పట్టడం దేనికి ఉదాహరణ?

1) రిడక్షన్ 2) అబ్జార్ప్షన్ 3) ట్రాన్స్‌పోర్టేషన్ 4) ఆక్సిడేషన్

98. వర్ణాంధత ఉన్న వ్యక్తి ఏ రంగుల తేడాను గుర్తించడానికి కష్టపడతాడు?

1) తెలుపు, పసుపు 2) ఆకుపచ్చ, వైలెట్ 3) నలుపు, నీలి 4) ఆకుపచ్చ, ఎరుపు

99. రసాయన పరంగా ఎంజైమ్ ఒక?

1) లిపిడ్ 2) విటమిన్ 3) ప్రొటీన్ 4) కార్బోహైడ్రేట్

100. రక్తం గడ్డ కట్టడానికి ఉపయోగపడే విటమిన్?

1) బి$_1$ 2) బి$_2$ 3) డి 4) కె

w

101. పాంక్రియాస్ గ్రంథి జనిత స్రావం?

1) ఇన్సులిన్  2) విటమిన్ ఎ  3) బైల్ రసం  4) ఏదీ కాదు

102. బాహ్య ఫలదీకరణం కలిగింది?

1) బొద్దింక  2) కప్ప  3) ఈగ  4) బల్లి

103. హిమోగ్లోబిన్ ప్రధాన విధి?

1) ఆక్సిజన్ పంపిణీ  2) బ్యాక్టీరియా అంతం చేయడం

3) రక్తహీనత రాకుండా చూడడం  4) శక్తి వినియోగించుకోవడం

104. కన్నీటిని స్రవించే గ్రంథులు?

1) లాక్రిమాల్  2) పిట్యూటరీ  3) థైరాయిడ్  4) పాంక్రియాస్

105. ఎంజైమ్‌లు దేనిలో ఉపయోగపడతాయి?

1) శ్వాసక్రియ  2) ఆహారం జీర్ణం కావడానికి  3) రక్షణ వ్యవస్థ  4) పునరుత్పత్తి

106. అధిక ఆవేగం కలిగించే గ్రంథి?

1) పిట్యూటరీ  2) థైరాయిడ్  3) ఎడ్రినల్  4) సలైవరి

107. మానవ శరీరంలోని అతి చిన్న ఎముక?

1) వెర్టెబ్రే  2) స్టేప్స్  3) ఫాలెంజెస్  4) మెటాకార్పల్స్

108. అప్పుడే జన్మించిన శిశువులో ఉండే ఎముకల సంఖ్య?

1) 206  2) 230  3) 280  4) 300

109. మలేరియా వ్యాధి దేనిపై ప్రభావం చూపుతుంది?

1) గుండె  2) ఊపిరితిత్తులు  3) ప్లీహం  4) మూత్రపిండాలు

110. డెంగూ జ్వరం రావడానికి కారణం?

1)బ్యాక్టీరియా  2) వైరస్  3) ఫంగి  4) ప్రొటోజోవా

SAKSHI

w

111. చర్మం బయట పొరను ఏమంటారు?

1) ఎక్టోడెర్మ్ 2) ఎండోడెర్మ్ 3) ఎపిడెర్మిస్ 4) డెర్మిస్

112. చేప ఎటువంటి ప్రాణి?

1) రక్తం లేని 2) వేడి రక్తపు 3) చల్లని రక్తపు 4) తెల్ల రక్తపు

113. హెర్బేరియమ్ ఒక?

1) ఎండిన ఔషధ మొక్కలను సేకరించేది

2) వివిధ రకాల ఔషధ మొక్కల సంచయ ఉద్యానవనం

3) వైద్య అవసర మొక్కల సేకరణ ఉద్యానవనం

4) ఎండిన మొక్కల నమూనాలు సంరక్షించే కేంద్రం

114. అధికంగా ఉపయోగించే యాంటీబయాటిక్ పెన్సిలిన్ దేని నుంచి తయారుచేస్తారు?

1) ఆల్గా 2) బ్యాక్టీరియం 3) ఫంగస్ 4) సింథటిక్ మార్గం

115. బైనామియల్ పేర్లు తయారీకి ఆద్యుడు?

1) డార్విన్ 2) హూకర్ 3) థియోఫ్రాస్టస్ 4) లిన్నేయస్

116. వీటిలో పరాన్న జీవి కానిది?

1) లౌస్ 2) దోమ 3) టిక్ 4) ఈగ

117. వీటిలో ప్రొటీన్ కానిది?

1) యాంటీబాడి 2) ఇన్సులిన్ 3) పెప్సిన్ 4) నాడ్ (+)

118. సాధారణంగా రంగు, విష నివారణ కోసం మొక్క ఏ భాగం నుంచి పసుపు సేకరిస్తారు?

1) వేరు 2) కాండం 3) పండు 4) పువ్వు

119. పాలలోని కొవ్వు పదార్థం ఏ కాలంలో తగ్గుతుంది?

1) చలి 2) వేసవి 3) వరా 4) ఏదీ కాదు

SAKSHI

120. ఆకు పచ్చని మొక్కలు పగటి సమయంలో కార్బన్‌డై ఆక్సైడ్ కాకుండా ఆక్సిజన్‌ను సృష్టిస్తాయి. దీని అర్థం?

1) ఆకుపచ్చని మొక్కలు శ్వాసించవు

2) ఆకుపచ్చని మొక్కలు దినంలో కూడా శ్వాసిస్తాయి కానీ వాటి శ్వాసక్రియ తక్కువగా ఉంటుంది

3) ఆకుపచ్చని మొక్కలు రాత్రిపూట మాత్రమే శ్వాసిస్తాయి

4) శ్వాసక్రియ స్థాయితో పోలిస్తే కిరణ జన్య సంయోగ క్రియ చాలా అధికం

121. చైనా వ్యోమగాములను ఏమంటారు?

1) కాస్మోనాట్
2) స్పాశియోనాట్
3) టైకోనాట్
4) సైలర్

122. అంతర్జాతీయ ఆస్ట్రోనామికల్ యూనియన్ ప్రకారం అధికారికంగా గుర్తించిన గ్రహాలు సౌరవ్యవస్థలో ఎన్నున్నాయి?

1) 9
2) 12
3) 10
4) 8

123. ఇస్రో ప్రయోగించనున్న చంద్రయాన్-IIతో నెరవేరనున్న సంకల్పం?

1) చంద్రుడి పైకి మానవుడిని పంపడం

2) మోటరైజ్‌డ్ రోవర్ చంద్రుడిపైకి పంపడం

3) మానవ రహిత స్పేస్ షటిల్ చంద్రుడిపైకి పంపడం

4) ఏదీ కాదు

124. ప్రపంచంలోనే పెద్ద సోలార్ స్టీమ్ కుకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసిన ప్రాంతం?

1) కోల్‌కతా
2) వడోదరా
3) మైసూర్
4) తిరుపతి

125. రాడార్ ఉపయోగం?

1) రేడియో రిసీవర్ ద్వారా సిగ్నల్స్ గ్రహించడం

2) గ్రహాల కదలికల అధ్యయనం

3) వస్తువులను పసిగట్టి సరైన స్థితిలో అమర్చడం

4) సూర్యుడిపై మచ్చల అధ్యయనం

126. కంప్యూటర్స్‌లోని ఐ.సి. తయారీలో ఉపయో గించేది?

1) సీసం
2) సిలికాన్
3) క్రోమియం
4) బంగారం

SAKSHI

127. రేడియో యాక్టివిటీని ఉపయోగించే రంగం?

1) వైద్యం 2) వ్యవసాయం 3) పరిశ్రమలు 4) పైవన్నీ

128. గామా రేడియేషన్ ఎందులో వాడుతారు?

1) ఆహార పదార్థాల స్టెరిలైజింగ్ 2) హానికారక కీటకాల నియంత్రణ
3) క్యాన్సర్ థెరపి 4) పైవన్నీ

129. రేడియో ఐసోటోప్స్ అంటే?

1) రేడియోయాక్టివ్ ఉన్న ఐసోటోప్స్
2) రేడియో తరంగాలను ప్రసరింపచేసే ఐసోటోప్స్
3) రేడియో సెట్లలో వాడే ఐసోటోప్స్
4) ఏదీ కాదు

130. కృత్రిమ ఉపగ్రహంలో ఎలక్ట్రిక్ ఎనర్జీకి ఆధారం?

1) మినీ న్యూక్లియర్ రియాక్టర్ 2) డైనమో
3) థర్మోపైల్ 4) సోలార్ సెల్స్

131. మునిగిపోయిన వస్తువులను గుర్తించడానికి వాడే పరికరం?

1) రాడార్ 2) సోనార్ 3) క్వాసార్ 4) పుల్సర్

132. కృత్రిమ ఉపగ్రహాన్ని భూమిపై నుంచి కచ్చితంగా గుర్తించడానికి వాడే సాధనం?

1) డాప్లర్ ఎఫెక్ట్ 2) రాడార్ 3) సోనార్ 4) జీమన్ ఎఫెక్ట్

133. రేడియోయాక్టివిటీ వీటిలో దీని గుణం?

1) అటామిక్ న్యూక్లి 2) ఎక్సైటెడ్ ఎలక్ట్రాన్స్
3) X-రేలు 4) అల్ట్రావైలెట్ కాంతి

134. సమాచార ఉపగ్రహాలు ఏ వాయుమండల పొరలో ఉంచుతారు?

1) స్ట్రాటో 2) ఐనో 3) ట్రోపో 4) ఎక్సో

135. తాత్కాలిక అయస్కాంతాలు తయారు చేయడానికి దేన్ని ఉపయోగిస్తారు?

1) తగరం 2) రాగి 3) మృదుఇనుము 4) ఉక్కు

SAKSHI

136. సూపర్ కంప్యూటర్లు ఏ ఆర్కిటెక్చర్‌పై ఆధారపడి ఉంటాయి?
1) లీనియర్ 2) పార్‌లెల్ 3) స్టాటిస్టికల్ 4) జియోమెట్రికల్

137. కంప్యూటర్‌కు అమోఘ శక్తి దేని వల్ల వస్తుంది?
1) విస్తృత మెమొరి 2) కచ్చితత్వం 3) వేగం 4) పైవన్నీ

138. నాసా ద్వారా అంతరిక్షంలోకి వెళ్లిన ద్వితీయ భారతీయ మహిళ?
1) కల్పనా చావ్లా 2) సునితా విలియమ్స్ 3) సోనియా డిసౌజా 4) మిశ్చెల్ రాబర్డ్

139. అణువు కేంద్రకంలో ఉండేది?
1) ప్రోటాన్లు, ఎలక్ట్రాన్లు 2) ఎలక్ట్రాన్లు, న్యూట్రాన్లు
3) న్యూట్రాన్లు మాత్రమే 4) ప్రోటాన్లు, న్యూట్రాన్లు

140. భూమి వయసు అంచనా వేయడంలో వాడే పద్ధతి?
1) యురేనియం డేటింగ్ 2) కార్బన్ డేటింగ్
3) ఆటామిక్ క్లాక్స్ 4) జీవ గడియారాలు

141. సూర్యుడిలో శక్తి ఉత్పన్నమయ్యే ప్రక్రియ?
1) యురేనియం విచ్ఛిత్తి 2) హీలియం కలయిక
3) హైడ్రోజన్ కలయిక 4) పై ప్రక్రియల సమ్మేళనం

142. శిలలు, ఖనిజాల్లో అధికంగా ఉండే పదార్థం?
1) కార్బన్ 2) సిలికాన్ 3) హైడ్రోజన్ 4) అల్యూమినియం

143. ఆఫ్టర్ షేవ్ లోషన్ వాడిన తర్వాత చర్మం కోమలం, మృదువుగా ఉండడానికి కారణం?
1) ఆల్కహాల్ 2) మెంథాల్ 3) గ్లిజరాల్ 4) పెర్‌ఫ్యూమ్

144. ఫ్యూజ్ వైరు లక్షణం?
1) అధిక నిరోధ శక్తి,అధిక ద్రవీభవన బిందు
2) స్వల్పనిరోధకశక్తి, అధికద్రవీభవనబిందు
3) అధికనిరోధ శక్తి, స్వల్పద్రవీభవన బిందు
4) స్వల్పనిరోధకశక్తి, స్వల్పద్రవీభవన బిందు



SAKSHI

145. నీటి బీకరులో మంచు కరిగినప్పుడు బీకర్‌లోని నీటి స్థాయి?
1) పెరుగుతుంది
2) తగ్గుతుంది
3) యథావిధిగా ఉంటుంది
4) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది

146. పిచికారి పనిచేసే సూత్రం?
1) న్యూటన్
2) ఆర్కిమెడిస్
3) బాయిల్
4) పాస్కల్

147. నీటిని 0° నుంచి 10°C వేడి చేసినపుడు, నీటి పరిమాణం?
1) ఒకే మాదిరిగా నెమ్మదిగా పెరుగుతుంది
2) ఒకే మాదిరిగా నెమ్మదిగా తగ్గుతుంది
3) మొదట పెరిగి తరువాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తరువాత పెరుగుతుంది

148. ఎలక్ట్రికల్ ఫిలమెంట్‌లో ఉపయోగించేది?
1) రాగి
2) అల్యూమినియం
3) ఇనుము
4) టంగ్‌స్టన్

149. విద్యుచ్ఛక్తికి మంచి వాహకం?
1) ఇనుము
2) అల్యూమినియం
3) రాగి
4) వెండి

150. కింది వానిలో రసాయన చర్య కానిది?
1) బొగ్గును మండించడం
2) నీటిని ఆవిరిగా మార్చడం
3) ఆహారాన్ని అరిగించడం
4) కాగితం మండించడం

SAKSHI

## వివరణలు

**ప్రశ్న57:** ఫైనాన్షియల్ టైమ్స్ సర్వేలో ఇండియన్ బిజినెస్ స్కూల్ 2008లో 20, 2009లో 15, 2010లో 12వ స్థానం పొందింది. కానీ ఆప్షన్లలో 12 లేదు కాబట్టి 2009లో వచ్చిన ర్యాంక్(15)ను సమా ధానంగా పరిగణించుకోవాలి. (ప్రశ్నపత్రం 2010 ర్యాంకింగ్స్ రాకముందే రూపొందినట్లు భావించొచ్చు)

**ప్రశ్న67:** చరిత్ర ఆధారంగా పరిగణిస్తే ఒకప్పుడు భారతదేశంలో బౌద్ధమతస్థులు అధికంగా ఉన్న ప్రదేశం బీహార్. 2001 జనాభా లెక్కల ప్రకారం పరిగణిస్తే అధిక సంఖ్యలో బౌద్ధ మతస్థులు ఉన్న ప్రదేశం మహారాష్ట్ర.

**ప్రశ్న68:** ఆర్యన్ పదం దేన్ని తెలుపుతుంది? ఈ ప్రశ్నకు సమాధానంగా అభ్యర్థులు తెగగా పొరబడొచ్చు. ప్రముఖ చరిత్ర కారుడు ఆర్.స్మిత్, ఇరానికా ఎన్‌సైక్లోపీడియా, వివిధ చరిత్రకారుల అభిప్రా యం ప్రకారం ఆర్యన్ అంటే భాషా సమూహం.